





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

బుధవారం 2 జూలై 2025


# మృతుల కుటుంబాలకు రూ. కోటి రూపాయలు ఆర్థిక సహాయం

– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి









మిగతా 4లో

## మృత్యుకూపంగా మారిన సిగాచి పరిశ్రమ



- 35 మంది కార్మికులు మృతి
- 34 మంది తీవ్రంగా గాయాలు
- కొనసాగుతున్న రెస్క్యూ టీమ్ సహాయక చర్యలు
- సహాయక చర్యల్లో సింగరేణి బృందం
- సిగాచి పరిశ్రమను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి
- మంత్రులతో కలిసి మీడియాతో మాట్లాడిన సీఎం
- ధ్రువ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన సీఎం
- క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- మృతులు క్షతగాత్రుల కుటుంబాలకు అండగా ఉంటామన్న సీఎం
- మృతుల కుటుంబాలకు కోటి, తీవ్రంగా గాయపడ్డ కార్మికులకు పది లక్షల రూపాయలు ప్రకటన
- ఘటనపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ
- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత
- ప్రమాద ఘటనలో పెళ్లయిన నెల రోజులకే కొత్త దంపతులు మిసింగ్
- పారిశ్రామిక వాడలో మిన్నంటిన కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు

మిగతా 8లో

## ప్రమాదానికి కారణమైన పరిశ్రమ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలి



- సెట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరుపించాలి
- తక్షణం మృతులకు కోటి రూపాయల పరిహారం చెల్లించాలి
- పరిశ్రమల్లో సౌకర్యాలపై తనిఖీలు నిర్వహించని అధికారులను సస్పెండ్ చేయాలి
- ప్రమాదంలో శాశ్వత వైకల్యం కల్గిన వారికి 50 లక్షలు.. గాయపడ్డ వారికి 10లక్షల పరిహారం చెల్లించాలి
- పరిశ్రమ ప్రమాద స్థలాన్ని పరిశీలించిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శ జాన్ వెస్లీ

సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి...ప్రమాదానికి కారణమైన పరిశ్రమ యాజమాన్యంపై కేసు నమోదు చేసి వెంటనే ఇక్కడికి రప్పించాలని, ఈ దుర్ఘటనపై సెట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరుపించాలని, తక్షణం మృతుల కుటుంబ సభ్యులకు కోటి రూపాయల పరిహారం చెల్లించాల ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఈరోజు పాశం మైలారం ప్రాంతంలో పేలిన సిగాచి పరిశ్రమ ప్రాంతాన్ని సిపిఎం ప్రతినిధి బృందంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ పరిశ్రమల్లో సౌకర్యాలపై తనిఖీలు నిర్వహించని అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. ప్రమాదంలో శాశ్వత వైకల్యం కల్గిన వారికి 50 లక్షలు.. గాయపడ్డ వారికి 10లక్షల పరిహారం చెల్లించాలని అన్నారు. చికిత్స పొందుతూన్న కార్మికుల్లో కూడా అనేకమంది పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. పారిశ్రామిక ప్రాంతంలో నిత్యం ప్రమాదాలు, కార్మికుల మృత్యువాతలు పడుతున్న ప్రభుత్వ అధికారులు కానీ, పరిశ్రమల యజమాన్యాలు కానీ పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఘటనలు జరిగితేనే అధికారుల పర్యటనలు చేసి తర్వాత గాలికి వదిలేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో కంపెనీ యాజమాన్యాలు లాభాలే తప్పా కార్మికుల భద్రత పట్టడం లేదన్నారు. ఆసియా ఖండంలోనే పేరొందిన ఈ ప్రాంతంలో "మృత్యు ఘటన" అత్యంత బాధాకరంగా పేర్కొన్నారు. కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. కనీస సౌకర్యాలు లేకుండా నడుస్తున్న కంపెనీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవలని అన్నారు. పరిశ్రమల యజమాన్యము లాభార్జనే ధ్యేయంగా రియాక్టర్లు పెళయన్నారు. అన్‌స్కిల్డ్ వర్కర్లతో రియాక్టర్ల వద్ద పని చేయించడం సరైంది కాదన్నారు. అన్‌స్కిల్డ్ వర్కర్లతో పని చేయించడం వల్లనే పరిశ్రమల్లో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, రాష్ట్ర నాయకులు రమేష్, వెంకటేశ్, జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం, రాజయ్య, మాణిక్, సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వర్ రావు, కృష్ణ, నాయకులు పాండురంగారెడ్డి, వాజిద్ అలీ, నర్సింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
2 జూలై 2025

## దేవాదయ భూములపై సమాచారాన్ని ఇవ్వాలని రాష్ట్ర సమాచార కమిషన్ ఆదేశం



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి టౌన్‌కు చెందిన హక్కుల కార్యకర్త ఎం.శ్రీధర్ దాఖలు చేసిన సమాచారం హక్కు దరఖాస్తుపై రాష్ట్ర సమాచార కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. సంగారెడ్డి రాజంపేట వద్ద ఉన్న సర్వే నెం. 292 లోని దేవాదయ భూమిపై అక్రమ నిర్మాణాలపై 2020 జూలై 4న శ్రీధర్ ఓ వినతిపత్రం (ఆర్.సి.నం.బి/384/2020)ను సంగారెడ్డిలోని దేవాదయ సహాయ కమిషనర్ కార్యాలయానికి పంపారు. ఈ అంశంలో దేవాదయ భూమిపై దేవాదయ శాఖ అధికారులు, తహసీల్దార్ నేతృత్వంలో సంయుక్త సర్వే జరిగిందన్న సమాచారం ఉంది. ఆ సర్వే నివేదికతోపాటు సంబంధిత అధికారుల విధులు, అధికారాలపై పూర్తి వివరాలను కోరినా, ప్రజా సమాచార అధికారులైన సంగారెడ్డి సహాయ కమిషనర్, అప్పీల్ అధికారి ఉప కమిషనర్ ు ఇద్దరూ సమాచారం ఇవ్వకపోవడంతో దరఖాస్తుదారు 2021 ఫిబ్రవరి 10న రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయించారు. దీంతో కేసును విచారించిన కమిషన్, గత జూన్ 25న జరిగిన విచారణలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఒక వారం లోగా ఎం.శ్రీధర్ కోరిన సమాచారం అందించాల్సిందిగా మెదక్‌కు చెందిన సంగారెడ్డి దేవాదయ సహాయ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది.

ప్రజల హక్కులకు ముఖ్యమైన ఆర్టీఐ చట్టాన్ని పట్టించుకోకుండా సమాచారం ఇవ్వకుండా మొండిగా వ్యవహరించిన అధికారులపై రాష్ట్ర సమాచార కమిషన్ తీర్పు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ భూములు, దేవాదయ స్థలాలు అక్రమాల బారిన పడుతున్న ఈ కాలంలో ప్రజా ఉద్యమకారుల పట్టుదలతో ఈ అంశం వెలుగులోకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన వెంకట్ గౌడ్ (గజిని)
### : కాంత్ మృతి బాధాకరం



కొల్చారం న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి వడ్డెర కాలనీ నిరుపేద కుటుంబానికి చెందిన సంపాంగి శ్రీకాంత్ సోమవారం మధ్యాహ్నం మెదక్ మండలం, మంబోజిపల్లి శివారులో గల నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఎదుట రోడ్డు ప్రమాదంలో. మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) శ్రీకాంత్ అంత్యక్రియల కోసం మృతుని కుటుంబ సభ్యులకు మానవత్వ దృక్పథంతో తన వంతుగా 5000 రూపాయలు, కొమ్ముల రాజా గౌడ్ 2500 రూపాయలు, ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్, గ్రామ ప్రజలు, వడ్డెర కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కరోనా సమయంలో డాక్టర్ల సేవలను వెలకట్టలేము
### జోగిపేట సబ్ ఇన్స్‌పెక్టర్ పాండు గౌడ్ - ఘనంగా డాక్టర్స్ డే




అందోల్ మేజర్ న్యూస్: డాక్టర్లుగా కరోనా సమయంలో అందించిన సేవలను వెలకట్టలేమని, జోగిపేట ఎస్ఐ పాండు తెలిపారు. మంగళవారం జోగిపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పది మంది డాక్టర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కరోనా సమయంలో తెగించి విధులు నిర్వహిస్తూ ఎంతో మంది ప్రాణాలను కాపాడుతారని, కనిపించే దేవుళ్లు డాక్టర్లని, ఒక రోగిని కాపాడేందుకు వారు ఒక విధంగా యుముడితో కొట్లాడతారని ఆయన ఉదహరించారు. వారి సేవలు అభినందనీయమన్నారు. ఈ ప్రాంతంలో నెలలో రెండు, మూడు కేసులు ఇలాంటివే వస్తున్నాయన్నారు. చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, చిన్నపాటి అప్పులకే ప్రాణాలు కోల్పోతున్నారని ఇలాంటి విషయాలపై లయన్స్‌క్లబ్, పోలీస్‌శాఖ కలిసి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపట్టాలని అయన సూచించారు.

మాజీ జోగిపేట సర్పంచ్ ఎస్.కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి దామోదర్ కృషి వల్ల 150 పడకల ఆసుపత్రి అందోలులో నిర్మిస్తున్నారని, వైద్య సేవలపై ఆయన ప్రత్యేక దృష్టి ఉందన్నారు.

ఒకే రోజు 15 సేవా కార్యక్రమాలు

లయనిస్టిక్ ఈయర్ 2026 సందర్భంగా జోగిపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం 15 రకాల వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు రవిశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. 2 కే రన్, రోడ్డుపై పారిశుధ్య కార్యక్రమాలు, క్లబ్ ఆవరణలో హరిత హారం కార్యక్రమం, మూడు, ప్రభుత్వ, రెండు ప్రైవేట్ పాఠశాలల్లో వ్యాసరచన పోటీలు, బహుమతుల ప్రధానం, డయాబెటిక్ క్యాంపులో పరీక్షలు, స్థానిక పబ్బతి హనుమాన్ దేవాలయంలో పూజలు, దానంపల్లి అనాధ ఆశ్రమం వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం, అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు బిస్కట్లు,



కూల్‌డ్రింక్‌ల పంపిణీ వంటి కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఎస్ జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చెర్మన్ జగన్, డిస్ట్రిక్ట్ లయన్స్‌క్లబ్ పీఆర్ఓ డాక్టర్ అనంతరెడ్డి, ఏరియా కోఆర్డినేటర్ ఎ.రాంబాబు, డిస్ట్రిక్ట్ కార్యదర్శులు పద్మనాభరెడ్డి, రామకృష్ణ,మాజీ రీజియన్ చైర్మన్ కృష్ణారెడ్డి, క్లబ్ కార్యదర్శి సంతోష్‌కుమార్, కోశాధికారి మల్లేశం, సహాయ కార్యదర్శి కొత్త శ్రీనివాస్, సభ్యులు ప్రదీప్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జాతీయ ఆహార భద్రత పథకం ఎల్ ఆర్ జి 52 రకం
### చిరు సంచులను రైతులకు అందజేసిన దుబ్బాక ఏ. ఓ. ప్రవీణ్ కుమార్



దుబ్బాక మేజర్ న్యూస్: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో దుబ్బాక మంగళవారం రోజున జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా ఎల్ ఆర్ జి 52 రకం కంది చిరుసంచులని రైతులకు అందజేసిన ఏ ఓ ప్రవీణ్ కుమార్. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా పప్పు ధాన్యపు పంటల సాగు పెంపు కొరకు అధిక దిగుబడినిచ్చే ఎండు తెగులు తట్టుకొనే రకాలను ఇవ్వటం జరుగుతుందన్నారు. వీటిని ఏక పంటగా లేదా పొలం గట్ల మీద విత్తుకోవచ్చు. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు సంతోష్, హరీష్, సురేందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారంలో ట్రాక్టర్ దొంగల హల్ చల్



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలో గుర్తుతెలియని కొందరు దొంగలు ట్రాక్టర్ విడిభాగాలు ఇంజన్ ఆయిల్ దొంగతనం చేస్తూ వరుస దొంగతనాలతో హడాలెత్తిస్తున్నారు. కొల్చారం గ్రామానికి చెందిన షాతల్లి శేకులు కు చెందిన ట్రాక్టర్ నుండి సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆయిల్ దొంగతనం చేశారు. గత వారం రోజుల క్రితం ఇదే గ్రామానికి చెందిన నింగోల బాణయ్య, ట్రాక్టర్ నుండి డాబర్ పట్టీలను తీసుకెళ్లారు. మరో వ్యక్తి రాజిరెడ్డి పొలం దున్నాలని ట్రాక్టర్కు కేజీ వీల్స్ ఎక్కించాలని మెదక్లో సర్వీసింగ్ చేయించి ఆయిల్ చేంజ్ చేయించుకుని వచ్చారు. మరునాడు ఉదయం డీజిల్ పోయించుకోవడానికి పెట్రోల్ బంకు వెళ్లి తిరిగి వస్తుండగా ఇంజన్ లో ఒక్కసారిగా పొగలు చెలరేగాయి. విప్పి చూసేసరికి ఇంజన్ ఆయిల్ లేదు. ముందు రోజే సర్వీసింగ్ చేయించి ఆయిల్ పోయించుకుని వచ్చిన ట్రాక్టర్లు తెల్లారేసరికి ఆయిల్ లేకపోవడంతో అంతా అవాక్కయ్యారు. వర్షాకాలం పంటలకు దుక్కులు సిద్ధం చేయడానికి ట్రాక్టర్లకు మరమ్మతులు చేయించి సిద్ధం చేసుకున్న తరుణంలో కొందరు ఇదే అదునుగా ట్రాక్టర్ల నుండి విడిభాగాలు ఆయిల్ దొంగతనాలు చేపట్టడం ఆందోళన కలిగిస్తుంది. ట్రాక్టర్లు ఉన్న వ్యక్తులు దొంగతనాలు చేస్తున్నారా, ఇతరులు దొంగతనాలు చేస్తూ విడిభాగాలు అమ్ముకుంటున్నారా అన్న విషయం అంతు పట్టటం లేదు. ఈ విషయంపై పక్కా నిగా ఉంచి దొంగతనాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు వాపోతున్నారు.

## కంది పంట విత్తనాల బ్యాగులను పంపిణీ
### -మండల వ్యవసాయ అధికారి సతీష్
### - మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మలజయరాజ్



కోహెడమేజర్ న్యూస్ మండల కేంద్రంలోని రైతువేదిక లో జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం లో భాగంగా నాలుగు కిలోల కంది పంట విత్తనాల బ్యాగులను మండల వ్యవసాయ అధికారి సతీష్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మలజయరాజ్,రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంది పంట సాగు విస్తీర్ణం పెంపుదల కొరకు ప్రభుత్వం రైతులకు చేయూతగా వంద శాతం సబ్సిడీపై విత్తనాలను ఇస్తుందని తెలిపారు.రైతులు పప్పు దినుసు పంటల సాగుపై శ్రద్ధ చూపాలని తెలిపారు. పంట సాగు మెలకువల గురించి వ్యవసాయ అధికారి సతీష్ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ,వైస్ చైర్మన్ భీంరెడ్డీ తిరుపతి రెడ్డి,మార్కెట్ కమిటి డైరెక్టర్లు,ఏఈఓలు,రైతులు పాల్గొన్నారు.

## నాగుసాని ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు



పాపన్నపేట మేజర్ న్యూస్:మండల పరిధిలోని నాగుసాని పల్లి ఉన్నత పాఠశాలలో "మెరుగైన ప్రపంచం మీతోనే ప్రారంభం " అనే అంశం పై లయన్స్ క్లబ్ మెదక్ జిల్లా వ్యాస రచన పోటీలు నిర్వహించి ప్రథమ,ద్వితీయ మరియు తృతీయ స్థానం పొందిన ప్రవీణ్,విజయలక్ష్మి,ఎలందర్ లకు నగదు పురస్కారం తో పాటు మెమంటో ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ప్రతినిధులు నీలకంఠం మాట్లాడుతూ విద్యార్థులు సేవ కార్యక్రమాలలో పాల్గొనాలని,సామజిక సేవ కార్యక్రమాలలో ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ప్రతినిధులు వనపర్తి వెంకటేశం గుప్తా , కిషన్,ప్రధానోపాధ్యాయులు రాంకిషన్,ఉపాధ్యాయులు నజీరుద్దీన్, శ్రీనివాస్,అశోక్‌కుమార్,నర్సింలు,సిద్దేశ్వర్,రేఖ,ముజీబ్,విద్యార్థులు పాల్గొన్నారు.

# జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- ఆశా వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలి - ఆషా వర్కర్స్ సమ్మె నోటీసు.**
**: సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్ కుమార్**

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ స్కీం వర్కర్స్ కు పిలుపు ఇచ్చారు. మంగళవారం నాడు సదాశివపేట పట్టణంలో ఉన్న వైద్యాధికారి కి ఆషా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వి. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని స్కీం వర్క్ ఆశా వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆశా వర్కర్ల పట్ల సవతితల్లి ప్రేమ చూపిస్తుంది అన్నారు. ఆశా వర్కర్లకు పని భారం ఎక్కువై పనికి తగ్గ ప్రతిఫలం రావడం లేదు అని అన్నారు. అదనపు పనితో ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి కార్మిక హక్కులు కాపాడాలని పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని ఆశ వర్కర్ల



సమస్యలు పరిష్కరించాలని ఈనెల తొమ్మిదో తారీఖున దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆశా వర్కర్స్ అందరూ పాల్గొని ప జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆషా వర్కర్స్ యూనియన్ లావణ్య, స్వప్న, శ్రీవాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస మూర్తి కీ గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ అందజేత

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణానికి చెందిన ప్రముఖ జ్యోతిష్య, వాస్తు పండితులు, పురోహితులు, దైవజ్ఞ కే.శ్రీనివాస మూర్తి పంతులుకు చెన్నైకు చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ అందజేశారు. గత 20 సంవత్సరాలుగా పురోహితునిగా జ్యోతిష్య, వాస్తు శాస్త్రాల ద్వారా ప్రజలకు చేస్తున్న విశేష సేవలను గుర్తించి యూనివర్సిటీ వారు శ్రీనివాస మూర్తి పంతులకు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేయడం జరిగింది. చెన్నైలో మైలాపూర్ గల భారతీయ విద్యా భవన్లో జరిగిన గౌరవ డాక్టరేట్ ప్రధాన ఉత్సవ సభలో శ్రీనివాస మూర్తి పంతులకు వివిధ ప్రముఖుల చేతుల మీదగా గౌరవ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. 2010వ సంవత్సరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుండి ఎంఏ జ్యోతిష్యంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సును పూర్తి చేశారు. అంతకు ముందు నుండి కూడా జ్యోతిష్య వాస్తు శాస్త్రాల ద్వారా పురోహితునిగా సేవలు అందిస్తూనే ఉన్నారు. గత 20 సంవత్సరాలుగా సదాశివపేట పట్టణంలో మరియు పరిసర గ్రామ ప్రజలకు హైదరాబాద్ పట్నానికి చెందిన ప్రజలకు జ్యోతిష్య, వాస్తు శాస్త్రాల ద్వారా పురోహితునిగా విశేష సేవలు అందించారు. గతంలో అనేక సంస్థల ద్వారా అవార్డులను శ్రీనివాస మూర్తి పంతులు పొంది ఉన్నారు. జ్యోతిషరత్న, వాస్తు ప్రవీణ, జ్యోతిష్య, విశారద వంటి అనేక బిరుదులు పొందినారు. అంతర్జాతీయ జ్యోతిష్య ఫెడరేషన్ సంస్థలో సభ్యులుగా కొనసాగుతున్నారు. శ్రీనివాస మూర్తి పంతులకు ప్రముఖ అంతర్జాతీయ



యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు మరియు పరిసర గ్రామ ప్రజలు పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ అవార్డు ప్రధానోత్సవ సభలో గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మాజీ జడ్జి కే.వెంకటేశన్, చీఫ్ జనరల్ మేనేజర్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఆటమిక్ ఎనర్జీ ఎన్.సెల్వరాజన్, స్పెషల్ కమిషనర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రిటైర్డ్ తమిళనాడు రాష్ట్రం కే.సంపత్ కుమార్, ఇండియన్ ఆర్మీ రిటైర్డ్ లెఫ్టినెంట్ కల్నల్ గణేషన్, అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ సైబర్ క్రైమ్ రిటైర్డ్ డి.తంగరాజు, అంబాసిడర్ లండన్ యూకే పరవేందర్ సింగ్ తదితరులు ప్రముఖులు ఈ అవార్డు ప్రధాన సభలో పాల్గొన్నారు.

# నిరుపేదల బతుకుల్లో వెలుగులు నింపేందుకే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ భూమి పూజ



కొండాపూర్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రభుత్వ హౌసింగ్ పథకం కింద నిరుపేదలకు న్యాయం చేయాలని ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసే కార్యక్రమాన్ని స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, ఎంపీడీవో సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. లబ్ధిదారుల చేతికి మంజూరు పత్రాలను అందజేసి, త్వరితగతిన ఇళ్ల నిర్మాణం ప్రారంభించేందుకు భూమిపూజ చేశారు.

ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు మాట్లాడుతూ, “ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా చాలా మంది పేదలకు గృహ కల నెరవేరుతోంది. నిధుల విడుదల, స్థలాల అందుబాటు, నిర్మాణ నిబంధనల ప్రకారం పనులు వేగంగా జరిగేలా చూస్తాం” అని అన్నారు.

ఎంపీడీవో సత్తయ్య మాట్లాడుతూ, “ప్రతి లబ్ధిదారుడికి నాణ్యమైన గృహం అందేలా అధికారులు, స్థానిక ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తారు. ఇళ్ల నిర్మాణంలో పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తాం” అని స్పష్టం చేశారు. పంచాయతీ కార్యదర్శి కటకం శ్రీనివాస్. మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి. కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి. మాజీ సర్పంచ్లు నర్సింలు. జగదీశ్వర్. రామారావు దేశ్పాండే. శివారెడ్డి. లబ్ధిదారులు. గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని నమ్ముకుంటే అన్ని శుభాలే

**-కోరిన కోరికలు తీర్చే చెల్లిని తల్లి : ఉపేందర్ గౌడ్**



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం కేంద్రమైన కొల్చారం లో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పూజ అభిషేకం కార్యక్రమాలు ఉపేందర్ గౌడ్ దంపతుల చే వేదమంత్రాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మను నమ్ముకుంటే అన్ని శుభా లే కోరిన కోరికలు తీర్చి కొంగు బంగారం మవుతుందని ఉపేందర్ గౌడ్ అన్నారు అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్ అశోక్ గౌడ్ యాద గౌడ్ శివ గౌడ్ సత్య గౌడ్ యాద గౌడ్ శ్రీనివాస్ గౌడ్ శివకుమార్ గౌడ్ కమ్మరి శ్రీనివాస్ ముత్యం అనిల్ వనమాల అనిల్ శ్రీధర్ వడ్ల శ్రీనివాస్ చౌరి గారి ప్రవీణ్ చెన్నయ్య సంజీవులు గౌడ సంగం సభ్యులు పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అన్నవితరణ స్వీకరించారు.

# ట్రేడ్ లైసెన్స్ జారీని మరింత వేగవంతం చేయాలి

**: సి డి ఎం ఏ అసిస్టెంట్ డైరెక్టర్ ఋషి కేష్ శ్రీ వాత్సవ్**





దుబ్బాక మేజర్ న్యూస్: పురపాలికలో పలు వాణిజ్య వ్యాపార దుకాణాలకు జారీ చేసే ట్రేడ్ లైసెన్స్ ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని నిర్లక్ష్యం వద్దని సిడిఎంఏ అసిస్టెంట్ డైరెక్టర్ ఋషికేష్ శ్రీవాత్సవ్ అన్నారు. మంగళవారం దుబ్బాక పురపాలిక కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పురపాలికలో జారీ చేస్తున్న ట్రేడ్ లైసెన్స ప్రక్రియ, భువన్ యాప్ లో ఇంటి పన్నులు చెల్లించే భవనాలకు సంబంధించిన వివరాలు రెండు పడక గదుల ఇళ్ల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను పురపాలిక కమిషనర్ కె.రమేష్ కుమార్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలికలో దుకాణాలు వ్యాపారాలు నిర్వహించేవారికి తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్సులు దరఖాస్తు చేసుకునే విధంగా పురపాలక సిబ్బంది మరింత అవగాహన కల్పించాలన్నారు. భువన్ యాప్ లో ప్రతి ఆస్తి పన్నుకు సంబంధించిన మదింపు వివరాలు భవనాల చిత్రాలు భవనాల విస్తీర్ణం ఆస్తి పన్ను చెల్లించని అక్రమ భవనాల వివరాలు వాణిజ్య దుకాణాలకు సంబంధించిన పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. పురపాలికలో గత నెల జూన్ 2 నుంచి సెప్టెంబర్ 10 వరకు నిర్వహిస్తున్న 100 రోజులు-50 కార్యక్రమాల బృహత్ ప్రణాళికను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. పలు వార్డుల్లో పారిశుద్ధ్య పరిస్థితులను మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. ఆయన వెంట పురపాలిక మేనేజర్ ఎజ్జు శ్రీనివాస్ సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి వార్డ్ ఆఫీసర్లు నరసయ్య, రమేష్ రాజయ్య, సాయికుమార్, ఇన్చార్జి పారిశుద్ధ్య అధికారి దిలీప్ తదితరులు ఉన్నారు.

# నీరు వెళ్లకుండా కాలువ తవ్వి మట్టిని పోసి

**- సదరు వ్యక్తిపై తహసిల్దార్ కు ఫిర్యాదు**



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట పట్టణంలోని ప్రధాన చెరువులైన కొచ్చేరువు, మల్లె చెరువు, వెంకన్నగారి చెరువు, సాయి చెరువులతో పాటు పట్టణ వర్షపు నీరు పెద్ద ఎత్తున వెళ్లే నీటికి కట్ట వేస్తున్నారని, దీనివల్ల, వర్షాకాలంలో తమ కోళ్ల ఫామ్‌లోకి పెద్ద ఎత్తున నీరు చేరే ప్రమాదం ఉందని బేతి రామచంద్ర రెడ్డి అనే వ్యక్తి సోమవారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. తమ కోళ్ల ఫామ్ లకు ఆనుకొని ఉన్న భూమిలో ఈ కట్టను నిర్మిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కట్టకు ఆనుకొని ఉన్న తమ కోళ్ల ఫామ్‌లోకి వర్షాకాలంలో భారీగా నీరు చేరి నష్టం వాటిల్లే అవకాశం ఉందని రామచంద్ర రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తహసీల్దార్ తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అధికారులు ఈ ఫిర్యాదుపై ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

# మృతుల కుటుంబాలకు రూ. కోటి రూపాయలు ఆర్థిక సహాయం

## – ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

◆ సిగాచి ఫార్మా సందర్శించిన ముఖ్యమంత్రి
◆ పరిశ్రమలో రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో సమీక్ష, ఇలాంటి సంఘటనలు
◆ రాష్ట్రంలో పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....భారీ అగ్ని ప్రమాదం సంభవించిన ఇస్నాపూర్ మండలం పాశ మైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా పరిశ్రమను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సందర్శించారు.భారీ అగ్ని ప్రమాదం జరిగిన సిగాచి పరిశ్రమలో ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. సందర్భంగా పరిశ్రమ ఆవరణ లో రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రమాదానికి గల కారణాలను వెలికి తీయడం కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఉన్నత స్థాయి అధికారులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. కమిటీ నివేదిక ఆధారంగా ప్రమాద నికి గల కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి సంఘటనలు ఇతర పరిశ్రమ లలో







జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం కోసం కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ నివేదిక ఆధారంగా రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలలో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. నిరంతరం అధికారుల బృందం పరిశ్రమలను తనిఖీ చేయాలని ప్రమాదం జరిగే అవకాశం ఉన్నచోట జాగ్రత్త చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పరిశ్రమలు ఫైర్ సేఫ్టీ శాఖల అధికారులను ఆదేశించారు. పరిశ్రమల్లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిశ్రమల యాజమాన్యంతో కలిసి రూ.కోటి రూపాయల ఆర్థిక సహాయం అందజేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదంలో మృతి కుటుంబీకులకు ప్రభుత్వం పరిశ్రమల యాజమాన్యం కలిసి రూ . కోటి రూపాయలు , తీవ్రంగా గాయపడిన కార్మికులకు రూ. 10 లక్షల రూపాయలు, స్వల్పంగా గాయపడిన కార్మికుల కు రూ. 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. తక్షణ సహాయంగా మృతుల కుటుంబ సభ్యులకు రూ లక్ష రూపాయలు , క్షతగాత్రులకు ,రూ. 50 వేల రూపాయలు అందజేయాలని స్థానిక కలెక్టర్ కు ఆదేశించినట్లు తెలిపారు.ప్రమాదంలో గాయపడిన వ్యక్తులకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. అవసరమైతే క్షతగాత్రులను మెరుగైన చికిత్స కోసం ఇతర పెద్ద ఆసుపత్రులకు తరలించాలని వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ పోలీసు సిబ్బందికి సూచించారు. ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తుల మృతదేహాలను వారి వారి స్వస్థలాలకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా చేర్చేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన గాయపడిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రమాదంలో గాయపడిన మృతి చెందిన కుటుంబాలకు చెందిన పిల్లలను ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్కు ఆదేశించారు. అనంతరం ప్రమాదంలో గాయపడి పటాన్చెరు లోని ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అధైర్య పడద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ



మంత్రి దామోదర్ రాజనర్సింహ, పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిర్ల శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, టి ఎస్ ఐ డి సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కలెక్టర్ పి ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్, రాష్ట్రస్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డ్రగ్స్ సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించిన : మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మధుకర్ స్వామి



దుబ్బాక మేజర్ న్యూస్: ఒక ఐడియా జీవితాన్ని మార్చేస్తుందని విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు క్రమశిక్షణగా మెదగాలని మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మధుకర్ స్వామి అన్నారు.మంగళవారం రోజున దుబ్బాకలోని ప్రవేట్ ఫంక్షన్ హాల్లో అఖిల రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాట్ నెక్స్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.అనంతరం విద్యార్థులకు డ్రగ్స్ సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ అకాడమీ కళాశాల ప్రిన్సిపుల్ మధుకర్ స్వామి మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువగా సెల్ ఫోన్లు చూస్తున్నారని అన్నారు. అవసరమున్నప్పుడే తప్ప ఫోన్ వాడాలి. ఎప్పుడు ఫోన్ వాడకూడదని అన్నారు.అంతేకాకుండా గుట్కాలు పాన్ మసాలా లాంటివి అలవాటు చేసుకుని మీ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. కష్టపడి చదివి చిన్న స్థాయి నుండి పెద్ద స్థాయి కూడా వెళ్ళవచ్చు అని అన్నారు. అనావసరమైన వాటికి ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు.విద్యార్థులు కళాశాలలకు వెళ్లేటప్పుడు తల్లిదండ్రులు అప్పుడప్పుడు వారి నడవడికను గమనించాలని అన్నారు.ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల రాజ్ ఫౌండేషన్ అధినేత కూకట్పల్లి ఎస్ఐ తౌడ సత్యనారాయణ,ప్రముఖ వ్యాపార వేత్త చింత రాజునల్ల శ్రీనివాస్ అఖిల రాజ్ ఫౌండేషన్ సభ్యులు ఇనుప రవి జోగు సాగర్ మహేష్, అందె ప్రవీణ్ అందె శ్రీనివాస్ అస్కె స్వామి అల్లిబిల్లి కుమార్ విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ డే సందర్భంగా ఘనంగా సన్మానం

– ఏఎన్ఎం రాజా రిబ్బిక, ఎమ్మెల్ హెచ్చ ప్రియాంక సేవలు అభినందనీయం
: సిపిఐ సహాయ మండల కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి



చేర్యాల మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో డాక్టర్ డే సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో ఘనంగా శాలువాతో ఏఎన్ఎం రాజా రిబ్బిక, ఎమ్మెల్యే హెచ్ పి కొనక ప్రియాంక ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఐ సహాయ మండల కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఏఎన్ఎం రాజా రిబ్బిక, ఎమ్మె ఎల్ హెచ్ పి ప్రియాంక సేవలు అభినందనీయమని వారి సేవలను కొనియాడారు. ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇల్లు ఇల్లు తిరిగి గర్భిణీ స్త్రీలకు, వృద్ధులకు, చిన్నపిల్లలకు, బాలింతలకు వైద్య సేవలు అందిస్తున్నారని వారి సేవలు వెలకట్టలేమని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత, లింగంపల్లి బాబు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆఫ్ వట్టిపల్లి వారి, ఆధ్వర్యంలో నోట్ బుక్స్ అందజేత



వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండలంలోని, లైన్స్ క్లబ్ ఆఫ్ వట్టిపల్లి, వారి ఆధ్వర్యంలో ఖాదిరా బాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అక్షర పాఠశాల వట్టిపల్లి, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా నోట్బుక్స్ పంపిణీ చేసినారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది, లైన్స్ చైర్మన్, కిషన్ రావు, మెంబర్లు, కే పెద్దన్న ఎండి సుల్తాన్, బి మైనద్దీన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రామాయంపేట అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తా

## - అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే రోహిత్ రావు







రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మండలమును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి శాయ శక్తుల కృషి చేయడమే కాకుండా,అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. మంగళవారం పట్టణంలోని వివిధ వార్డుల్లో సుమారు 8 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల సంక్షేమం, నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం చేయలేని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని ఆయన స్పష్టం చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణంతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు. వర్షాకాలంలో ఎదురయ్యే మురుగునీటి సమస్యలను పరిష్కరించేందుకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతోపారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, ప్రజల ఆరోగ్యానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. వివిధ కుల సంఘాల ఆత్మగౌరవాన్ని పెంపొందించే లక్ష్యంతో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఇవి సామాజిక కార్యక్రమాలకు, సమావేశాలకు వేదికగా నిలుస్తాయని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమల సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు రామాయంపేటలోని ప్రముఖ ఆలయాలను సందర్శించారు. చెత్తరమ్మ ఆలయం, రేణుక మాత ఎల్లమ్మ ఆలయం, మల్లన్న ఆలయం, హనుమాన్ టెంపుల్, పెద్దమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో టీపీసీసీ కార్యదర్శ చౌదరి సుప్రభాత రావు, రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, అధికార పార్టీకి చెందిన నాయకులు గజవాడ నాగరాజు, దేమే యాదగిరి, సుందర్ సింగ్,అల్లాడి వెంకటి, దేవుని రాజు, చిలుక గంగాధర్, ఎనిషెట్టి అశోక్ గుప్తా.. సుంకోజు దామోదర్, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, బండారి మహేందర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, చింతల యాదగిరి , పిట్ల ప్రకాష్, చింతల స్వామి, డాకీ స్వామి, విప్లవ్, దేవుని నరసింహులు, ఫ్లెక్సీ రవి, గుడాల యాదగిరి, జీడిపల్లి సత్యనారాయణ, కుమార్ సాగర్, బైరం కుమార్, తోపాటు స్థానిక నాయకులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఇంజనీరింగ్ కౌన్సెలింగ్..



మేజర్ న్యూస్, నంగునూరు: ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ కోర్సుల ప్రవేశానికి రాష్ట్ర వ్యాప్తంగా కౌన్సిలింగ్ మంగళవారం ప్రారంభమైంది. టీజీఈఎపి సెట్ - 2025లో పొందిన ర్యాంకుల ఆధారంగా కల్పించే ప్రవేశాల కోసం నిర్వహించే కౌన్సెలింగ్ లో భాగంగా ధ్రువ పత్రాల పరిశీలన రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేసిన 36 హెల్ప్ లైన్ కేంద్రాలలో ప్రారంభమైంది. సిద్దిపేట జిల్లా రాజగోపాలపేట లోని పాలిటెక్నిక్ లో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కేంద్రంలో మంగళవారం ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించారు. స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థుల ధ్రువపత్రాలను పరిశీలించి లాగిన్ ఐడి కేటాయించారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై టీజీఈఎపిసెట్-2025 లో అర్హత సాధించిన విద్యార్థులు ఇంజనీరింగ్ కోర్సులను అభ్యసించడానికి వీలుగా ఈ కౌన్సెలింగ్ ను ఈనెల ఆరవ తేదీ వరకు 2025 వరకు ప్రభుత్వ పాలిటెక్నిక్ లో నిర్వహిస్తామని హెల్ప్ లైన్ కేంద్రం సమన్వయకర్త, రాజగోపాలపేట పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు ఆలుగోజు గోవర్ధన్ తెలిపారు. అభినవ్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ సిబ్బంది పాతూరి శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ షెహబాజ్, రాజు, రామకృష్ణ, కవిత, శ్రీనివాస్, విజయ్ కుమార్, రాజమౌళి , మధుబాబు విద్యార్థుల ధ్రువపత్రాలను పరిశీలించారు. స్లాట్ విధానంలో నిర్వహించే ఈ కౌన్సెలింగ్ లో విద్యార్థులకు చెందిన వివిధ రకాల ధ్రువపత్రాల పరిశీలన చేసి వెబ్ ఆప్షన్స్ కు సంబంధించిన సూచనలు చేశారు. మంగళవారం నిర్వహించిన కౌన్సెలింగ్ లో 300 మంది విద్యార్థులు పాల్గొని ధ్రువపత్రాల పరిశీలన చేయించుకున్నారని ప్రధానాచార్యుడు గోవర్ధన్ వివరించారు..

# పాశామైలారం ఘటనపై టిడిపి నేతల పర్యటన

- ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై కఠినంగా చర్యలు తీసుకోవాలి
- మృతుల కుటుంబాలను ప్రభుత్వము అన్ని విధాల ఆదుకోవాలి



సంగారెడ్డి మేజర్ న్యూస్ : పాశామైలారం పరిశ్రమలోని సిగాచీ కంపెనీలో రియాక్టర్లు పేలిన దుర్ఘటనలో 50 మందికి పైగా మృతిచెందిన నేపథ్యంలో, తెలుగుదేశం పార్టీ తరఫున పలువురు నేతలు మంగళవారం సంఘటన స్థలాన్ని సందర్శించారు. ఈ పర్యటనలో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింలు, టీటీడీ బోర్డు మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి, మెదక్ పార్లమెంట్ కన్వీనర్ ఇల్లేందుల రమేష్, పటాన్ చేరు ఇంచార్జి కరికే సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు దుర్గాప్రసాద్, అశోక్ గౌడ్, కసిరెడ్డి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా బక్కని నర్సింలు మాట్లాడుతూ,**

– "ఈ ఘటన చాలా హృదయవిదారకమైనది. ప్రభుత్వం ఈ ఘటనపై వేగంగా విచారణ జరిపి, మానవ తప్పిదమేదైనా ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి. తీవ్రంగా గాయపడినవారికి చికిత్స ఖర్చులను ప్రభుత్వం భరించాలి. ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలి," అని డిమాండ్ చేశారు.

**నన్నూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ,** "ప్రభుత్వం తక్షణమే సహాయక చర్యలు వేగవంతం చేయాలి. మృతుల కుటుంబాలను గుర్తించి వారికి సకాలంలో న్యాయం చేయాలి," అన్నారు.

**ఇల్లేందుల రమేష్ మాట్లాడుతూ,** "ఇంతమంది ప్రాణాలు పోవడం చాలా బాధాకరం. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. క్షతగాత్రులకు రూ. 50 లక్షల పరిహారం ఇవ్వాలని కోరుతున్నాం," అన్నారు.

**కరికే సత్యనారాయణ మాట్లాడుతూ,** "ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా పరిశ్రమలపై నిరంతర పర్యవేక్షణ అవసరం. ప్రభుత్వం దానికో ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలి," అన్నారు.

**రాష్ట్ర నేతలు దుర్గాప్రసాద్, అశోక్ గౌడ్, కసిరెడ్డి శేఖర్ రెడ్డి లు మాట్లాడుతూ,**

"సిగాచీ కంపెనీ యాజమాన్యం స్పందించి మృతుల కుటుంబాలకు రూ. కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి. వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలి," అని డిమాండ్ చేశారు.

ఈ పర్యటనలో పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు. వారిలో అశోక్ గుప్తా, జనార్ధన్, కృష్ణ, బందెన్న గౌడ్, మల్లేష్ యాదవ్, హనుమంత రెడ్డి, నాగేంద్ర (నాని), ఎస్కె నహీం, రాగం రామచందర్ యాదవ్, వి.సాయన్న, యండి రఫీక్, యండి నజీర్, శ్రీనివాస చారి తదితరులు ఉన్నారు.

# ప్రాణాన్ని ప్రాణంగా పెట్టి రక్షించే దేవుళ్లు డాక్టర్లు

## చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.శ్రీను

**– చేర్యాల డాక్టర్ల ఆద్వర్యంలో భారీ ర్యాలీ – యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత గుండె వైద్య శిబిరం**
**– వందలాది ప్రజలకు ఉచిత గుండె పరీక్షలు చేసిన వైద్యులు.**



చేర్యాల : తన ప్రాణాలను ప్రాణంగా పెట్టి రక్షించే దేవుళ్ళు డాక్టర్లు మాత్రమేనని చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. శీను అన్నారు. చేర్యాల పట్టణంలో సీడీఏ (చేర్యాల డాక్టర్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో డాక్టర్స్ డే పురస్కరించుకొని మంగళవారం యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో అక్షర ఆసుపత్రిలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అంతకుముందు చేర్యాల గాంధీ సెంటర్ నుండి విద్యార్థులు, పట్టణ ప్రజలు, నాయకులతో డాక్టర్లు హనుమాన్ టెంపుల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ మానవహారంగా ఏర్పడి డాక్టర్స్ అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేర్యాల సిఐ ఎల్. శ్రీను హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు డ్రగ్స్ కు బానిసై తమ విలువైన జీవితాలలో ఆగం చేసుకోవద్దని సూచించారు. ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ముందస్తు జాగ్రత్త పడుతూ ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచనలు చేస్తూ డాక్టర్లు తన వ్యాపారం నడవడం ముఖ్యం కాదని ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. ఆగిపోయే ఊపిరిని నిలిపే ప్రత్యక్ష దైవం,ఆపద సమయంలో కూడా నిస్వార్ధంగా సేవలు అందిస్తూ తమ ప్రాణాలను సైతం ప్రాణంగా పెట్టి ఇతరుల ప్రాణాలు కాపాడేందుకు నిరంతరం శ్రమిస్తూ సమాజ శ్రేయస్సు కోసమే బతుకే డాక్టర్ లందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్సై పీ.నీరేష్,చేర్యాల ఎంఈఓ రచ్చ కిష్టయ్య, ప్రొహిబిషనరీ ఎస్ఐ సమత, యశోద హాస్పిటల్ కోర్డియాలజిస్టు డాక్టర్ శ్రీకాంత్, చేర్యాల డివిజన్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, ఉపాధ్యక్షులు ఏడెల్లి సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి తుంగ రఘునందన్ రాణా, బాలకిషన్, సతీష్, సిద్దిపేట ఆర్థోపెటిక్ డాక్టర్ మేక శ్రీకాంత్, స్థానిక నాయకులు, పుర్మ ఆగంరెడ్డి, దాసరి కళావతి, అంకుగారి శ్రీధర్ రెడ్డి, అందె బీరయ్య, మేడిశెట్టి శ్రీధర్, అందె అశోక్, మేక మల్లేశం, పుర్మ వెంకట్ రెడ్డి, ముస్త్యాల నాగేశ్వర్ రావు, తడక లింగమూర్తి, పాల లక్ష్మీనారాయణ, దాసరి శ్రీకాంత్, బుట్టి సత్యనారాయణ, ఎండి జహురుద్దీన్, తాటికొండ సదానందం, చందా శ్రీకాంత్, ప్రైవేట్ పాఠశాల సంఘం అధ్యక్షులు తౌట రామాంజనేయులు, మల్లారెడ్డి, దేవేందర్ రెడ్డి, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు

# ప్రతిఒక్కరి జీవితంలో వైద్యుల పాత్ర కీలకం

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్....... కుకునూరుపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ అఖిలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి,మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు నందకిషోర్ శర్మ,హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరి జీవితంలో వైద్యుల పాత్ర కీలకం,మనిషి పుట్టుక నుంచి చివరి క్షణం వరకు ప్రతి ఒక్కరి జీవితంలో వైద్యులు పాత్ర అత్యంత కీలకమైనదని, వారి సేవలు అభినందనీయమని అన్నారు. కుకునూరుపల్లి మండల ప్రజలను డెంగీ మలేరియా ఇతరత్రా వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అంతకుముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రెడ్డమైన రవీందర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెడ్డిమైన



రవి,ఇతర నాయకులు, చత్రపతి శివాజీ యూత్ సభ్యులు,ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొనడం జరిగింది.

## పేలిన రియాక్టర్ ఇంకా అరుపులే వినిపిస్తున్నాయంటూ విలపిస్తున్న కార్మికులు



**- పాశమైలారం ఘోర ప్రమాదంలో మృతుల సంఖ్య 42కి చేరిక**

**- శిథిలాల కింద చిక్కుకున్న మరికొంతమంది పలువురు ఇంకా గల్లంతు**

సంగారెడ్డి, మేజర్ న్యూస్ : పాశమైలారం వద్ద ఉన్న సిగాచి బయోటెక్ పరిశ్రమలో జరిగిన రియాక్టర్ పేలుడు ఘటన మరెన్నో కుటుంబాల జీవితాలను కూల్చేసింది. శిథిలాల కింద తవ్వకాలు కొనసాగుతుండగా ఒక్కొక్కటిగా మృతదేహాలు బయట పడుతున్నాయి. మృతుల సంఖ్య 42కి పెరిగింది. సమాచారం మేరకు ఇంకా 20 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకొని ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. రికవరీ మరియు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

ఈ దుర్ఘటనలో మృతులలో ఎక్కువ మంది తమిళనాడు, బీహార్, ఝార ండ్ రాష్ట్రాలకు చెందిన కార్మికులే ఉన్నారు. ముప్పతిమూడు మంది తీవ్రంగా గాయపడగా, వారిని హైదరాబాదు, సంగారెడ్డి ప్రాంతాల ఆసుపత్రుల్లో చేర్చారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం.

ఘటన స్థలంలోనే ఉన్న ఓ కార్మికుడు మాట్లాడుతూ %–

"ఒక్కసారిగా బాంబు పేలినట్లుగా పెద్ద శబ్దం వచ్చింది. వెంటనే మంటలు చుట్టుముట్టాయి. ఏం జరుగుతోందో అర్థం కాలేదు. మా కళ్ల ముందే కొంతమంది మంటల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. 'కాపాడండి... కాపాడండి' అంటూ కొందరు బతికే ఉండేందుకు ఎంతగా విన్నవించినా, వే-ఎమేమీ చేయలేకపోయాం. ఆ అరుపులు ఇంకా చెవుల్లో వినిపిస్తున్నాయి" అంటూ కన్నీరు మున్నీరవుతున్నారు.

ఈ ప్రమాదంలో తన తమ్ముడి ఆచూకీ కోసం గత రెండు రోజులుగా వెతుకుతున్న ఓ అక్క పరిస్థితి ఉద్వేగపూరితంగా కలిచివేస్తోంది. "ఇద్దరమ్మాండి కుటుంబం నమ్ముకున్న తమ్ముడు రెండు రోజుల క్రితమే ఉద్యోగంలో చేరాడు. పేలుడు జరిగినరోజే డ్యూటీలో ఉన్నాడు. పరిశ్రమవద్దా? ఆసుపత్రిలోనా? ఎక్కడా అతని ఆచూకీ లేదు. ఒక్కసారి ఆయనని చూసేదాకా నేను వెనక్కి వెళ్లను" అంటూ ఆమె బోరున విలపించింది.

ఇదొక కుటుంబం విషాదగాథ మాత్రమే కాదు ఇలా దారుణమైన సంఘటనతో అనేక కుటుంబాలు కన్నీటి మడుగులో మునిగిపోయాయి. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు, అధికారుల నిర్లక్ష్యం పట్ల తీవ్రంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాధిత కుటుంబాలకు తక్షణమే న్యాయం చేయాలని, ఘటనపై సమగ్ర విచారణ జరపాలని ప్రజలు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## జన్మదినం పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థుల సౌకర్యార్థం రూ. 50వేలతో సౌకర్యాలు




కొండాపూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన ఎల్.శ్రీధర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ 50వెలతో అవసరమయ్యే సౌకర్యాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం గొల్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో సోదరుడు జన్మదిన సందర్భంగా సురక్షిత మంచి యంత్రం,విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మనిషి జీవనానికి అవసరమయ్యే మంచినీటి యంత్రంతో పాటు విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేయడం మంచి పరిణామం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యాభ్యాసానికి విద్యార్థులను ప్రోత్సహించేలా శ్రీకారం చుట్టడంపై శ్రీధర్ రెడ్డిని ఉపాధ్యాయ బృందం అభినందించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు ప్రభాకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, నాగిరెడ్డి,జంగారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సత్యనారాయణ, దావీద్ తదితరులు పాల్గొన్నారు.



## వావిలాలలో ఎల్లమ్మ కళ్యాణోత్సవం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం వావిలాల గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాల్లో వెలసిన ఎల్లమ్మ తల్లి ఆలయంలో జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎంపీపీ కుటుంబ సభ్యులు అమ్మవారికి బోనాల మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా పోతరాజులు, శివసత్తుల విన్యాసాలు అందరినీ ఆకర్షించాయి. ఈ బోనాల ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ ఘనంగా సన్మానించారు. అమ్మవారి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొడకంచి మాజీ ఉపసర్పంచ్ అభిలాష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు, గ్రామ-స్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.డి ఇంతియాజ్ సేవలు ప్రశంసనీయం

**: బొల్లారం మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ: డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్'గా గతంలో సేవలందించి ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఎం.డి ఇంతియాజ్ అహ్మద్ వీడ్కోలు సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు చంద్రారెడ్డి మాట్లాడుతూ... బొల్లారం మున్సిపాలిటీ అభివృద్ధిలో ఎండి ఇంతియాజ్ అహ్మద్ అందించిన సేవలను కొనియాడారు. విరమణ అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, మున్సిపల్ నాయకులు చక్రపాణి, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు వివిఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఆటో కార్మికుడి కుటుంబానికి వి.వి.ఆర్ ఫౌండేషన్ ఆపద సమయంలో అండగా నిలిచింది. యాదగిరి అనే ఆటో డ్రైవర్ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి వివిఆర్ ఫౌండేషన్ తరపున అంత్యక్రియల కోసం ఏడు వేల రూపాయలు7,000 కార్మిక నాయకుడు లఖన్ సింగ్ ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు. కష్టాల్లో ఉన్న కుటుంబానికి పెద్ద మనసుతో ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ సభ్యులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు నాగిరెడ్డి, జంగి రెడ్డి, సురేష్, కృష్ణ, బాధిత కుటుంబ సభ్యులు, ఆటో యూనియన్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న పెంకుటిల్లు కూల్చివేతలు




తూప్రాన్ : మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 8 ప్రమాదకరంగా ఉన్న పెంకటిల్లు మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆదేశాల మేరకు కూల్చివేతలు నిర్వహిస్తున్నామని టౌన్ ప్లాన్ దుర్గయ్య తెలిపారు, శిథిలావస్థలో ఉన్న 8 పెంకటిన్లు మంగళవారం జెసిబి సాయంతో మున్సిపాలిటీలోని కూల్చి వేసినట్లు టౌన్ ప్లాన్ దుర్గయ్య తెలిపారు. మున్సిపాలిటీ సిబ్బంది కలిసి మున్సిపాలిటీలోని శిఖలావస్థలో ఉన్న పెంకటి ఇండ్లు వార్డ్ ఆఫీసర్లతోని సర్వే నిర్వహించి ఎక్కడైతే ప్రమాదంగా ఉన్న ఇండ్లను గుర్తించి కూల్చి వేస్తున్నట్లు మున్సిపాలిటీ లో100 రోజుల భాగంగా మున్సిపాలిటీలోని పెంకట్టి ఇల్లులను కూల్చివేశారు ,ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ భాస్కర్, వేదాంతు, వాడు ఆఫీసర్లు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అరులైన ప్రతి ఒక్కరికి విడుతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

## - ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన

## : "దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన ఉపాధ్యక్షులు బురాని శ్రీకాంత్

దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజిపేట వార్డులో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సి హెచ్. శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన ఉపాధ్యక్షులు బురాని శ్రీకాంత్ కరాటే మాస్టర్, స్థానిక నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి కొబరికాయ కోట్టి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రజా పాలన పనిచేస్తుందని ప్రతి నిరుపేద కుటుంబానికి గూడు కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని అరులైన ప్రతి ఒక్కరికి విడుతల వారిగా ఇందిరమ్మ ఇల్లు మంజూరా చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈ జాహ్నవి,వార్డు ఆఫీసర్ రమేష్,ఇందిరమ్మ కమిటీ



సభ్యులు,9వ వార్డు ఇంచార్జ్ గట్టు శ్రీకాంత్,ఎర్వ కుమార్,గట్టు కిరణ్,మాజీ కౌన్సిలర్ బత్తుల స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై,బెల్ట్ ఐడి కార్డుల పంపిణీ

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నందగోకుల్ ఎంపీయుపిఎస్ పాఠశాలలో మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టై, బెల్ట్, ఐడి కార్డులను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రవేట్ పాఠశాలకు దీటుగా ఉండాలనే ఉద్దేశంతో విద్యార్థులకు టై, బెల్ట్,ఐడి కార్డులు అందించామన్నారు. ప్రైవేట్ పాఠశాలలు దీటుగా విద్యను అందిస్తున్నామని ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులను చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దశరథం, గణేష్, షాదుల్లా హుస్సేన్, సౌమ్య,గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి, స్కూల్ చైర్మన్ నర్మదా, వివోఏ మంగ తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్స్ డే సందర్భంగా చెట్ల మొక్కలు నాటిన లయన్స్ క్లబ్ సభ్యులు

రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా రామయంపేట లైన్స్ క్లబ్,ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియన్ ఆధ్వర్యంలో చెట్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రామాయంపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులు దేమే యాదగిరి మాట్లాడుతూ లయన్స్ గవర్నర్ అమర్ నాథ్ ఆదేశానుసారం శుభ్ ఆరంబ్ కార్యక్రమంలో భాగంగా



చెట్ల మొక్కలు నాటమన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్




టీం సభ్యులు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం లో జిమ్ ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో రామయంపేట లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,లయన్స్ క్లబ్ సెక్రటరీ తిరుపతి గౌడ్,కోశాధికారి జిపి. స్వామి,వైస్ ప్రెసిడెంట్ శివ కుమార్, గుడ్ల శ్రీకాంత్, వినయ్ గౌడ్,నాయిని వెంకటేశం,యాద గౌడ్,అరుణ్ కుమార్,శ్రీకాంత్ గౌడ్, చంద్రకాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## : కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ

సిద్ధిపేట:మేజర్ న్యూస్: పేద ప్రజల ఇంటి కలను సాకారం చేస్తున్న మనసున్న నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని రాష్ట్ర ముఖ్యమంత్రిని కొనియాడారు సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ.బుధవారం సిద్ధిపేట పట్టణంలోని స్థానిక మున్సిపల్ 9,10,11,20 ,38,43 వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి ఇంటి నిర్మాణ భూమి పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ తో కలిసి పూజల హరికృష్ణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేరు రానివారు ఆందోళన పడవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని హామీ ఇచ్చారు.గతంలో



డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని కెసిఆర్ మాయమాటలు చెప్పి కాలయాపన చేశారని కెసిఆర్ ప్రభుత్వంలో ఆయన కుటుంబం సంక్షేమం తప్ప ప్రజల సంక్షేమం పట్టించుకోలేదన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం పెంచుకున్నారని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు.

తెలంగాణను కెసిఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారని కానీ రేవంత్ రెడ్డి ఆ అప్పులను చెల్లిస్తూనే అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు.బీసీలకు ప్రాధాన్యత ఇచ్చేందుకు కులగణన చేసి రేవంత్ రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని చెప్పారు. కల్వకుంట్ల కుటుంబం ఎక్కడ జైలుకు పోతుందో ఎక్కడ తమ భవిష్యత్తు నాశనమవుతుందోనని బిఆర్ఎస్ నాయకులు,ఎమ్మెల్యేల్లో ఆందోళన మొదలై దాడులకు పాల్పడుతున్నారు అని తెలిపారు.అలాంటి దాడులకు కాంగ్రెస్ ప్రభుత్వం బయపడదని ఎంత కష్టమైనా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా నెరవేరుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొమ్మల యాదగిరి,ముద్దం లక్ష్మి,రియాజుద్దీన్,షాబుద్దీన్ ,ఖలిముద్దీన్,పయ్యావుల ఎల్లం యాదవ్,గ్యాదరి మధు,నజ్జు,హర్షద్,వహాబ్,రజిని,సంతోష,సాయి ప్రతాప్,రాకేష్,రాజు,మెరుగు రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నార్లపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి సుజాత 26 వేలు, బెజమైన రాకేష్, కు 60, వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి,చేతుల మీదుగా అందించారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు నిరుపేదలకు వరం అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులకు సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రాకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షుడు శ్రీశైలం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన

# విద్యను పెంపొందించాలి



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంపొందించి కుకునూరుపల్లి మండలాన్ని ఆదర్శంగా తయారు చేద్దామని మండల ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు.కుకునూర్పల్లి ప్రాథమిక పాఠశాలలో సుమారు 60 మంది విద్యార్థులను పాఠశాలలో నమోదు చేయడానికి కృషిచేసిన ప్రధానోపాధ్యాయుడితో పాటు ఉపాధ్యాయులను ఎంఈఓ మంగళవారం శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థుల నమోదుకు కృషి చేయాలని సమాజ భాగస్వామ్యం కూడా దీనికి అవసరమన్నారు.అందరం కలిసి మండలాన్ని ఆదర్శంగా తయారు చేద్దామని ఈసందర్భంగా పేర్కొన్నాడు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు,సిఆర్పి సంతోష్ ఏఐపీసీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ సహజమే...

## సేవలతో గుర్తింపు పొందాలి: జావిద్ అలీ

### : సంగారెడ్డి మున్సిపాలిటీలో ఇంతియాజ్ అహ్మద్ కు ఘనంగా వీడ్కోలు



సంగారెడ్డి మేజర్ న్యూస్: ఉద్యోగ విరమణ ప్రతి ఒక్కరికీ సహజమే కానీ, ఉద్యోగ జీవితంలో ప్రజలకు సేవ చేస్తూ గుర్తింపు పొందడం గొప్ప విషయం అని టీఎన్జీవో సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ అన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో డీజీ.ఇంతియాజ్ అహ్మద్‌కు గౌరవప్రదంగా నిర్వహించిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ఇంతియాజ్ అహ్మద్ మున్సిపాలిటీలో గత 30 ఏళ్లుగా సేవలందిస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో భాగస్వామిగా నిలిచారని జావిద్ అలీ పేర్కొన్నారు. "అతని శ్రమ, నిబద్ధత, సమర్థత మున్సిపల్ వ్యవస్థకు విలువను చేకూర్చింది. ఆయన సేవలు కార్మికులకు, అధికారులు, ప్రజలకు స్ఫూర్తిదాయకం," అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో గౌరవ అధ్యక్షుడు కసిని శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.అంతకు ముందు ఇంతియాజ్ అహ్మద్‌కు శాలువా కప్పి సన్మానించారు. మధుర జ్ఞాపకాల మధ్య నిర్వాహితులెందరో అభినందనలు తెలిపారు. ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ "నా 30 ఏళ్ల ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. ప్రజల కోసం పనిచేయగలగడం నా భాగ్యంగా భావిస్తున్నాను," అని భావోద్వేగంతో చెప్పారు

# మృత్యుకూపంగా మారిన సిగాచి పరిశ్రమ

- 35 మంది కార్మికులు మృతి
- 34 మంది తీవ్రంగా గాయాలు
- కొనసాగుతున్న రెస్క్యూ టీమ్ సహాయక చర్యలులి
- సహాయక చర్యల్లో సింగరేణి బృందం
- సిగాచి పరిశ్రమను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి
- మంత్రులతో కలిసి మీడియాతో మాట్లాడిన సీఎం
- ధ్రువ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన సీఎం
- క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- మృతులు క్షతగాత్రుల కుటుంబాలకు అండగా ఉంటామన్న సీఎం
- మృతుల కుటుంబాలకు కోటి, తీవ్రంగా గాయపడ్డ కార్మికులకు పది లక్షల రూపాయలు ప్రకటన
- ఘటనపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ
- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత
- ప్రమాద ఘటనలో పెళ్లయిన నెల రోజులకే కొత్త దంపతులు మిస్సింగ్
- పారిశ్రామిక వాడలో మిన్నంటిన కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు












పటాన్ చేరు మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు మండలం పాశమైలారం పారిశ్రామిక వాడలో నిన్న జరిగిన ఘోర రసాయన ప్రమాదం రాష్ట్రాన్ని కలిసివేసింది. శిగాచి ఇండస్ట్రీస్ కి చెందిన ఈ రసాయన కర్మాగారంలో సంభవించిన పేలుడు మంటల వల్ల ఇప్పటికి 37 పైగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. మరెన్నో శేవాలు ఇప్పటికీ గుర్తుతెలియని స్థితిలో ఉండడంతో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

ప్రమాద సమయంలో వర్షం పడుతున్న కూడా సహాయక చర్యలు రాత్రి పొద్దునే వరకు కొనసాగాయి. ఎన్డీఆర్ఎఫ్ అగ్నిమాపక సిబ్బంది పోలీస్ శాఖతో కలిసి హాయ్ అక్క బృందాలు మృతదేహాల వెలికితీతకు ముమ్మురంగా ప్రయత్నిస్తున్నాయి. బాధితులను స్థానిక ఆసుపత్రులకు తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ విషాద ఘటనపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రెండు లక్షల చొప్పున గాయపడిన వారికి 50 వేల చొప్పున నష్టపరిహారం ప్రకటించింది. కేంద్ర హెూంశాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే ఒక ప్రకటన విడుదల చేసింది.

ఇదిలా ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదయం 9 గంటలకు ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అగ్ని ప్రమాద ఘటనపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. గాయపడిన బాధితులను పరామర్శించి పరిస్థితిపై సమగ్ర నివేదిక తీసుకొని ఉన్నట్లు సీఎం కార్యాలయం తెలిపింది.

**ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు...** ప్రమాదానికి గల కారణాలను వెలికితీయడం కోసం ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఉన్నత స్థాయి అధికారతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. కమిటీ నివేదిక ఆధారంగా ప్రమాదానికి గల కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి సంఘటనలు ఇతర పరిశ్రమలలో జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం కోసం కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ నివేదిక ఆధారంగా రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలలో పటిష్టమైన భద్రచార్యులు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు. నిరంతరం అధికారుల బృందం పరిశ్రమలను తనిఖీ చేయాలని ప్రమాదం జరిగే అవకాశం ఉన్నచోట జాగ్రత్త చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉన్నచోట జాగ్రత్తలు చర్యలు చేపట్టేలా ఫైర్ సేఫ్టీ శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. పరిశ్రమల్లో జరిగిన ప్రమాదంతో మృతి చెందిన మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిశ్రమల యజమాన్యంతో కలిసి రూపాయలకు కోటి ఆర్థిక సహాయం అందజేసేలా చూస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రమాదంలో మృతుల కుటుంబీకులకు ప్రభుత్వం పరిశ్రమల యాజమాన్యం కలిసి కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడిన కార్మికులకు 10 లక్షల రూపాయలు, స్వల్పంగా గాయపడిన కార్మికులకు 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నట్లు సీఎం తెలిపారు.

తక్షణ సహాయంగా మృతుల కుటుంబాలకు లక్ష రూపాయలు



శతకాత్రులకు 50 వేల రూపాయలు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

గాయపడ్డ వారికి మెరుగైన వైద్య సేవలను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. అవసరమైతే క్షతగాత్రులను మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆసుపత్రులకు తరలించాలని వైద్య ఆరోగ్యశాఖ రెవెన్యూ పోలీసు సిబ్బందికి సూచించారు. ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తుల మృతదేహాలను వారి వారి స్వస్థలాలకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా చేర్చేలా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాద ఘటనలో మృతి చెందిన గాయపడిన కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రమాదంలో మృతి చెంది గాయపడ్డ కార్మిక పిల్లలను ప్రభుత్వా రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.

గాయపడ్డ క్షతగాత్రులను ధ్రువ ఆసుపత్రిలో పరామర్శించిన సీఎం

ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను సీఎం రేవంత్ రెడ్డి పటాన్ చేరు లోని ధ్రువ ఆసుపత్రిని సందర్శించి పరామర్శించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అధైర్య పడవద్దని సీఎం భరోసా కల్పించారు. ప్రమాద బాధితులకు వైద్య బృందం మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,టీఎస్ ఐడిసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ,ఎస్పీ పరితోష్ పంకజ్ కుమార్, రాష్ట్రస్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు వెంట ఉన్నారు.

**క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత**

పరిశ్రమ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఎమ్మెల్సీ కవిత పటాన్ చెరువులోని ధ్రువ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా క్షతగాత్రులతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని అన్ని విధాల అండగా ఉంటామని చికిత్స పొందుతున్న బాధితులకు కవిత భరోసా కల్పించారు. మృతులకు క్షతగాత్రులకు అన్ని విధాల అండగా ఉండి ప్రభుత్వ సహాయం అందేలా చూస్తామని తెలిపారు.

**ప్రేమించి పెళ్లయిన నెల రోజులకే..... ఓ జంట మిస్సింగ్**



పాశమైలారం సిగాచి పరిశ్రమ ఘటనలో పెళ్లయి నెలరోజులు గడుస్తున్నావో కొత్తజంట కనిపించకుండా పోయిందనే వార్తలు వినిపిస్తున్నాయి. భార్యాభర్తలిద్దరూ పరిశ్రమలో ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లా జమ్మలమడుగు గ్రామానికి చెందిన నామాల రమ్య నిఖిల్ రెడ్డిలది ప్రేమ వివాహం. వీరు సిగాచి పరిశ్రమ లో పనిచేస్తూ ఒకరినొకరు ఇష్టపడి ప్రేమ వివాహం చేసుకున్నారు. కాగా సోమవారం పరిశ్రమలో జరిగిన ఘటనలో వీరిద్దరూ కనిపించకుండా పోయారు. పెళ్లయిన నెల రోజులకే ఈ జంటకు ప్రమాదంలో మృత్యువాత పడినట్లుగా భావిస్తున్నారు. కాళ్ల పారా నీ సైతం ఆరని ఓ కొత్త జంట అప్పుడే నిండు నూరేళ్లు నిండడం స్థానికంగా అందరి హృదయాలను కలిసి వేస్తుంది. వీరిని గుర్తించేందుకు రెస్క్యూ టీమ్ శిథిలాల కింద విశ్వ ప్రయత్నాలను చేస్తుంది. అదేవిధంగా ప్రమాద ఘటనలో మరికొంతమంది శిథిలాల కింద ఉండవచ్చని వారిని సైతం బయటకు తీసేందుకు సింగరేణి నుంచి ప్రత్యేక బృందాలను పాశమైలారానికి రప్పించారు. కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్ ఇంకెన్ని చేదు నిజాలను వినవలసి వస్తోందని బాధితుల ఆక్రందనలు మిన్నంటుతున్నాయి. ఈ భయంకరమైన ఘటనతో పారిశ్రామికవాడలో విషాదం విలయ తాండవం చేస్తున్నట్లుగా ఉంది.